# కామ్రేడ్ గురవారెడ్డి వర్ధంతి సభ

**ప్రొద్దుటూరు, 3-11-2020 :**

తరిమెల నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్టు నాయకులు, అమరులు కా॥ భీమవరపు గురవారెడ్డి 3వ వర్ధంతి సందర్భంగా కృష్ణాజిల్లా ప్రొద్దుటూరులోని ఆ కామ్రేడ్ స్థూపం వద్ద పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులు జోహార్లర్పించారు. తొలుత అమరజీవుల స్మృతి చిహ్నం వద్ద స్థూప నిర్మాణ కమిటి సీనియర్ కామ్రేడ్స్ అమరులందరికీ జోహార్లర్పించారు. సిపిఐ(ఎం-ఎల్) జిల్లా నాయకులు కా॥ జగన్ ఈ కార్యక్రమం నిర్వహించగా ఈ సందర్భంగా జరిగిన సభకు పార్టీ జిల్లా నాయకులు కా॥ వీరబాబు అధ్యక్షత వహించారు. కా॥ గురవారెడ్డితోపాటు ఇటీవల కాలంలోనే మృతి చెందిన పార్టీ కేంద్ర నాయకులు కా॥ జశ్వంతరావు, పార్టీ జిల్లా నాయకులు కా॥ పూర్ణచంద్రరావులకు నివాళులర్పిస్తూ స్థూపం వద్ద హాజరైనవారంతా రెండు నిముషాలు మౌనం పాటించారు. ఈ సభలో జనసాహితి రాష్ట్ర అధ్యక్షులు కా॥ దివికుమార్ మాట్లాడుతూ దేశ, రాష్ట్ర సంక్షోభ పరిస్థితులు, వాటికి మూలమైన పాలకుల విధానాలను వివరించి, వానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. ఈ సభలో ఇంకా స్త్రీ విముక్తి సంఘటన రాష్ట్ర అధ్యక్షులు కా॥ చల్లపల్లి విజయ, టి.ఎన్. మెమోరియల్ ట్రస్టు కోశాధికారి బి.ప్రభాకర్, రైతు కూలీ సంఘం(ఆం.ప్ర.) జిల్లా నాయకులు కా॥ బి.సాంబశివారెడ్డి పాల్గొని ప్రసంగించారు.

★ ★ ★